GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 18 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపండి..!

- ప్రజా భద్రతకు భంగం కలిగించిన వారిపట్ల కఠినంగా ఉండాలి...!
- మహిళలు,ఎస్సీ,ఎస్టీ వర్గాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి....!
- వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయం సందర్శించిన డీజిపి...!
- జిల్లాలో పర్యటక ప్రాంతం పై..ఫామ్ హౌస్ లపై..వీకెండ్ పార్టీలపై ప్రత్యేక నిఘా పెట్టాలి...!
- ప్రజలకు భద్రత కల్పించి జిల్లాకు.రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలి..!
- అధికారులను ఆదేశించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్...!

2లో










# బోరు కోసం.. ఊరు విరాళం...!

- పూల్లపల్లిలో 12 రోజులుగా మరమ్మతులకు నోచుకోని బోరు మోటరు...!
- రిపేర్ కోసం ప్రతి ఇంటికీ రూ.200 చొప్పున చందాలు వాసులు...!
- ఛందాలతో గ్రామస్తులే బోరు మోటార్ బాగుచేసుకున్న వైనం...!
- మిషన్ భగీరథ నీరు వచ్చేదే అరకొర అంటున్నా గ్రామస్తులు..!
- నెల రోజుల్లో సమస్య పరిష్కారిస్తాం..!
- మిషన్ భగీరథ నవాబ్ పేట్ ఏఈ అఖిల్...!

2లో

# ప్రాణాలు పోయాక పట్టించుకుంటారా..?

## విద్యుత్ అధికారులూ మా ప్రాణాలు లెక్కలేదా..?

- చేవెళ్ల మున్సిపాలిటీ వెంకటరమణ కాలనిలో కరెంట్ తీగలు దండెం తీగల్లా వేలాడుతున్నాయి
- అధికారులకు బిల్లుల వసూళ్లపై ఉన్న చిత్తశుద్ధి ప్రమాదాల నివారణపై లేదని ప్రజాగ్రహం
- సమస్య పొంచి ఉందని వేడుకున్న స్పందన కరువు
- ఉన్నతాదికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన కరెంట్ తీగలను వెంటనే సరిచేయాలంటున్న కాలనీవాసులు

2లో



**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** చేవెళ్ల మున్సిపాలిటీలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారుతోంది. నిర్వహణ లోపంతో చేవెళ్ల మున్సిపాలిటీ వెంకట రమణ కాలనీలో ఇటీవల విద్యుత్ మరమ్మత్తులు చేశారు. నిర్వహణ లోపంతో ఇండ్ల మధ్యలోని రోడ్డుపై ఉన్న విద్యుత్ తీగలు లూజ్ లైన్లుగా మారి దండెం

# ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మ దిన వేడుకలు .



**కోదాడ : జూన్ 17( క్రైమ్ మిర్రర్):** కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని శకుంతల థియేటర్ సెంటర్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు అభివృద్దే ఆశయంగా,నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్నింటినీ త్యాగం చేసి నిరంతరం ప్రజల కోసం తపిస్తున్న నాయకులు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుజ్ఞ, ఖాజా గౌడ్, కర్రీ సుబ్బారావు, సుధాకర్, తదితరులు కార్యకర్తలు

# బోరు కోసం.. ఊరు విరాళం...!

**క్రైమ్ మిర్రర్ / జూన్ (17) వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** త్రాగు నీటి కోసం గ్రామస్తులు తంటాలు పడుతున్న సంఘటన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పూల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గత 12 రోజుల క్రితం గ్రామానికి చెందిన బోరు మోటర్ పాడైపోయి,వైర్లు కాలిపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు చెప్పుకొచ్చారు.మిషన్ భగీరథ నీటి సరఫరా అయినా ఒకటి,రెండు రోజులు అరకొరగా తాగునీటి సరఫరా జరుగుతుందని గ్రామప్రజలు వాపోతున్నారు. బోరుమోటర్ పాడవ్వడంతో తాగునీటి కొరత ఏర్పడింది. భగీరథ పైప్ లైన్ నిర్మాణ గ్రామంలో చేపట్టినట్లు చేసి చేతులు దులుపుకున్నారని మిషన్ భగీరథ అధికారని గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. నీటి సమస్య పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే గ్రామ పంచాయతీలో నిధులు లేవని చెప్పడంతో గ్రామస్తులే చందాలు వేసుకొని మోటర్ మరమ్మతులు చేయించుకున్నారు.ఈ మేరకు ఆదివారం, సోమవారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఇంటికి రూ. 200 చొప్పున సుమారు 30 వేల వరకు చందాలు వసూలు చేసి బోరు మోటర్ ని బాగు చేయించుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి నిధులు లేక అధికారులు సైతం మరమ్మతు పనులకు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామానికి మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేసినా పెద్దగా ఫలితం లేకపోయింది.దీంతో బోరునీటితోనే ప్రజలు అవసరాలు తీర్చుకుంటున్నారు.

## గ్రామానికి చెందిన బోరే దిక్కు..!



12 రోజులుగా తాగునీరు బోరు మోటర్ కాలిపోవడంతో నీటి సమస్య ఏర్పడింది.గ్రామంలో ఇంటింటికి తిరిగి చందాలు వసూలు చేసి బోరును బాగు చేయించుకున్నాం. మిషన్ భగీరథ సమస్య గ్రామంలో చాలా ఇబ్బందికరంగా ఉంది.అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి సమస్యను పరిష్కరించాలి.

**పెంటరెడ్డి - పూల్లపల్లి గ్రామస్తులు..!**

## నెల రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి...!

పూల్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్య మా దృష్టికి వచ్చింది.ప్రస్తుతం విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నెల రోజుల్లో నీటి సమస్యను పరిష్కరమయ్యేలా చూస్తానని చెప్పారు.

**మిషన్ భగీరథ ఏఈ అఖిల్ - నవాబ్ పేట్**

# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపండి..!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాల పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ పోలీసు అధికారులకు ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ ఆవరణలో మల్టీ జోన్-2 ఐ.జి వి.సత్యనారాయణ, చార్మినార్ జోన్ డిఐజి తప్సీర్ ఇక్బాల్, ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ,అదనపు ఎస్పీలు,డిఎస్పీలు, ఇన్స్పెక్టర్స్,ఎస్సైలతో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం డీజీపీ జితేందర్ నిర్వహించి మాట్లాడారు.పోలీసు సిబ్బంది ఎవరికివారు ఉత్తమ సేవలందించినట్లయితే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు.ప్రతి కేసులో సమర్థమంతమైన,నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.తరచుగా నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై రికార్డులు పక్కాగా నమోదు చేసి,వారి నేర చరిత్రను బట్టి రౌడీ షీట్,సస్పెక్ట్ షీట్ తెరవాలని, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రో-యాక్టివ్ పోలీసింగ్‌ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగకముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు.అదేవిధంగా, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు.జిల్లాలో ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రాష్ట్రంలో లేకుండా నిర్మూలించాలని అన్నారు.సరిహద్దు పోలీస్ స్టేషన్ల అధికారులు మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం దాడులు నిర్వహించి మత్తు పదార్థాలను పూర్తిగా అరికట్టాలని తెలిపారు.ప్రభుత్వ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించి వ్యాపారం చేసే వారిని, ఇసుక మాఫియాను, మట్కా,గేమింగ్ వంటి జూదాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని,రాత్రి వేళల్లో వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.మహిళలు, ఎస్సీ,ఎస్టీ వర్గాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డీజీపీ స్పష్టం చేశారు.మహిళలపై నేరాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి, పకడ్బందీ దర్యాప్తు ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు.రోడ్డు



ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని హాట్ స్పాట్లను గుర్తించి ఆర్‌టిఏ,రెవెన్యూ,ఆర్ అండ్ బి, ఇతర అధికారులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని,"మనకు ఒక ప్రమాదం కేవలం ఒక సంఖ్య మాత్రమే కావచ్చు,కానీ దాని వల్ల ఒక కుటుంబం పెద్ద దిక్కును కోల్పోతుంది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నేరాల నియంత్రణలో సీసీటీవీల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను చైతన్యపరచాలని, ఇప్పటికే ఉన్నవి పనిచేసేలా చూసి,మరమ్మతులుంటే వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు.పోలీసులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ,స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలని డీజీపీ పేర్కొన్నారు.ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, 'డయల్ 100'కు వచ్చే కాల్స్‌పై తక్షణమే స్పందించాలన్నారు.పోలీస్ స్టేషన్లలోని అన్ని ఫంక్షనల్ వర్టికల్స్‌లో అధికారులు,సిబ్బంది కష్టపడి పనిచేయాలని సూచించారు.తాము చేసిన పనిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ,ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు.వికారాబాద్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు,ఫార్మ్ హౌస్ లు ,వికెండ్లలో జరిగే పార్టీలపైనా ప్రత్యేక నిఘా పెట్టాలని డిజిపి పేర్కొన్నారు.అన్నింటికన్నా ముఖ్యంగా, కేసులలో కన్విక్షన్ (నేర రుజువు) శాతాన్ని గణనీయంగా పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని,కేసులలో చార్జ్ షీట్ లను వెంటనే వేయాలని అన్నారు.ఈ దిశగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా జిల్లాలో శాంతిభద్రతలను కాపాడి,ప్రజలకు మరింత భద్రతను కల్పించాలని,జిల్లాకు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కు మంచి పేరు తీసుకొని రావాలని డిజిపి పేర్కొన్నారు. ముందుగా డిజిపి డా.జితేందర్ కు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు.



# ప్రాణాలు పోయాక పట్టించుకుంటారా..?

మాదిరిగా ప్రమాదకరంగా వేలాడుతున్నాయి.ఇదే దారిగుండా నిత్యం స్కూల్ బస్సులు,ఇతర వాహనాలు నడుస్తుంటాయి.అయితే ఇలా వేలాడుతున్న కరెంట్ తీగల వల్ల పెను ప్రమాదం పొంచి ఉందని విద్యుత్ అధికారులకు విన్నవించిన విద్దురంగా మాట్లాడుతున్నారని కాలనీవాసులు గరం అవుతున్నారు.అధికారులకు బిల్లుల వసూళ్లపై ఉన్న చిత్తశుద్ధి ప్రమాదాల నివారణపై లేదని వేలాడుతున్న కరెంట్ తీగలే సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.విద్యుత్ శాఖ అధికారులకు మా ప్రాణాలంటే లెక్కలేదా..?అంటూ ఆవేదన చెందుతున్నారు.ఉన్నతాదికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా మారిన కరెంట్ తీగలను సరిచేయాలని వెంకటరమణ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం...

**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్:** జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని రాయికల్ మండలంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.,నరేష్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 3సం,,లు నిండిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డా.,నరేష్ మాట్లాడుతూ 3సం,,లు నిండిన పిల్లలను అంగన్వాడి సెంటర్ కి పంపాలి అని, అంగన్వాడిలో పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య ఉంటుంది అని అంగన్వాడి సెంటర్ కి వచ్చే పిల్లలకు ప్రిస్కూల్ పుస్తకాలు, రెండు డ్రెస్సులు, అసెస్మెంట్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది అని, మంచి అలవాట్ల గురించి చెప్పడం జరుగుతుంది అని, ప్రి స్కూల్ టైం టేబుల్ ఉంటుంది అని, అంగన్వాడిలో ప్రి స్కూల్ కంప్లీట్ అయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కూడా నిర్వహించడం జరుగుతుందని అని ప్రొజెక్టర్ ద్వారా పిల్లల తల్లితండ్రులకు చూపించి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలను క్రమం తప్పకుండా ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్ కి పంపాలి అని, గర్భిణిలకు, బాలింతలకు, ప్రిస్కూల్ పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఒక పూట భోజనం అంగన్వాడి సెంటర్ లో ఉంటుంది అని, 7నెలల నుండి 3సం,,ల లోపు పిల్లలకు టి.హెచ్.ఆర్ (కోడిగుడ్లుంబాలామృతం) ఇవ్వడం జరుగుతుంది అని, ప్రతి నెలలో పిల్లల ఎత్తు, బరువులను బట్టి లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి లోప పోషణ ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుంది అని, పోషణ వాటిక మరియు పేరటి తోటల పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది.

# పేద విద్యార్థిని మెడికల్ విద్యకు ఉప్పల వెంకటేష్ భరోసా

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఆమనగల్లు మండలం నుచ్చుగుట్ట తండాకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన వర్త్యావత్ యశస్విని మెడికల్ విద్యకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అండగా నిలిచారు. సోమవారం వెలువడిన మెడికల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 445 ర్యాంకుని సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన యశస్విని మంగళవారం ఉప్పల వెంకటేష్ ను హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ ఆమెకు అభినందనలు తెలిపి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదింటి గిరిజన బిడ్డ యశస్విని మెడిసిన్ పూర్తి చేయడం కోసం కొప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గిరిజన లంబాడ తండాల్లో పుట్టి, కన్నా తల్లిదండ్రుల కష్టాలను చూస్తూ పెరిగి నేడు ఉస్మానియా,



గాంధీ వంటి మెడికల్ కళాశాలల్లో సీటును సాధించిన యశస్విని ఎంతోమంది గిరిజన బిడ్డలకు ఆదర్శమని ఉప్పల వెంకటేష్ కొనియాడారు.

# లీస్టులో పేర్లు వచ్చిన వాటిని ఎందుకు మారుస్తున్నారు..?

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలు తగవు
- ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ 7 ప్రకారం అర్హత ఉన్న నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి ఇవ్వాలని, ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో రాజకీయాలు తగవని, ఇప్పటికైనా ఇండ్లు కావలసిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వము లాగా కాకుండా సంక్షేమ పథకాలను అర్హత కలిగిన వారందరికీ అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక్కొక్క గ్రామంలో నిజమైన లబ్ధిదారులను పదుల సంఖ్యలో తొలగిస్తున్నారని నర్సింహ ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను మరో మారు గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో ఎంపిక చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కాంగ్రెస్ గ్రామ కమిటీలుగా మారాయని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చూడాలని గ్రామాల అభివృద్ధిల విషయంలో, సంక్షేమ




పథకాల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో ప్రజలందరినీ, అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి అందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తేనే నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇవ్వకపోతే మండల వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య , కొండపురం యాదగిరి, మధ్యపురం బాల నరసింహ, కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని రాజుపేట పిఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2009-2010 లో పదోవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు పాఠశాలకు రూ,26 వేల విలువ చేసే టేబుల్ మరియు బీరువా ను పాఠశాల ఉపాధ్యాయులకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు చెట్టుపల్లి స్నేహ కుమార్,సాధనపల్లి అశోక్ కుమార్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లి, పుట్టిన ఊరు, ఓనమాలు దిద్దిన పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశ్యంతో వస్తువులను అందజేయడం జరిగిందని అదేవిధంగా ప్రస్తుతం పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులు 100% ఫలితాలు సాధించిన వారికి ప్రోత్సాహకరంగా ప్రథమ,ద్వితీయ బహుమతులుగా విద్యార్థులకు రూ,4000 మరియు రూ,2000 నగదును అందజేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ మాట్లాడుతూ పాఠశాలకు అనేక విధాలుగా స్వచ్ఛంద సేవా సంస్థలు సహాయం చేస్తూ ఉన్నారని, అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థులు దాతృత్వ గుణంతో సహాయం చేయడం అభినందనీయమని అన్నారు.పాఠశాల విద్యాభివృద్ధికి సహాయ సహకారంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న




విద్యార్థులు పాఠశాలలో జాయిన్ అయ్యే విధంగా తమ వంతు సహకారం అందించాలని కోరారు.పాఠశాలకు పెద్ద మొత్తంలో విలువైన వస్తువులు బహుకరించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తరుపున పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ముక్కెర మురళీ కృష్ణ, మంచాల సాగర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నీ దారులన్నీ మూసుకుపోయిన



**సంస్థాన్ నారాయణపూర్, (క్రైమ్ మిర్రర్):** దారులన్నీ మూసుకపోయినప్పుడు తెరిచి ఉన్నది ముళ్ళబాటైనా సరే పల్లేర్లు మొలచిన సరే కారు చీకటి కమ్ముకున్న సరే ఆశలన్నీ అడియాసలైన సరే నీ అడుగులు ఆపకు... నీ ప్రయత్నం చెరపకు.... నలుదిక్కులను ఒక్కటి చేసి సంకల్ప బలాన్ని కూడగట్టుకొని నీ ప్రయాణం సాగనివ్వు నీ గమ్యం చేరనివ్వు ఏదో ఒక రోజున నువ్వు అబ్బురపోయేలా ప్రపంచాన్ని జయించినంతలా మూసుకుపోయిన దారులన్నీ పూలబాటై స్వాగతం పలుకుతుంది శ్రమకు తగ్గ ఫలితముంటుంది అన్వేషణకు ఆకారం ఏర్పడుతుంది నీ ఆయుధం శ్రమ అయితే గెలుపు నీ బానిస అవుతుంది విజయ బావుట విజయకేతనం ఎగురుతుంది బాలు కత్తుల

# అక్షరాభ్యాసానికి అక్షర కేంద్రాలు అంగన్వాడీలు

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ :** అక్షరాభ్యాసానికి అక్షర కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాలు అని రంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత అన్నారు. ఎన్టీఆర్ నగర్ ఫేస్ 3 కేంద్రంలో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని ఐదు ఏళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అక్షరాభ్యాసం తో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తుంది అని ఆమె వివరించారు. మధ్యాహ్న భోజనం, పాలు, గుడ్లు తదితర ఆహార పదార్థాలను ఉచితంగా ఇస్తున్నామని ఆమె తెలిపారు. ఏడు నెలల వయస్సు నుంచి మూడు సంవత్సరాల వయస్సు వరకు బాలామృతం, గుడ్లు ఇంటికి సరఫరా చేస్తామని ఆమె వివరించారు. మూడు సంవత్సరాల వయస్సు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు ఉన్న బాల బాలికలను ఖచ్చితంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సిడిపిఓ రేణుక, సూపర్ వైజర్ సావిత్రి, యాదగిరి, అంగన్వాడీ టీచర్లు గంగా, పుష్పలత, సునీత ఆశా వర్కర్లు హేమలత, వెంకటమ్మ, అంజమ్మ, కళమ్మ బాలబాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## సాయి నగర్ చౌరస్తాలో ఘనంగా ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయి నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన కేకును కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ తో కలిసి కట్ చేశారు. అనంతరం బాణ సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నంది కంటి శ్రీధర్ మాట్లాడుతూ మంచి మనసున్న నాయకుడు పేదల పక్షపాతి మర్రి రాజశేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు నిండా నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రానున్న రోజులలో బీఆర్ఎస్ కు బీఆర్ఎస్ కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మేకల రాము యాదవ్, జీవిసి వెంకన్న, బైరు అనిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు పాల్గొన్నారు.

## తుర్క కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని

**ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి వినతి పత్రం అందజేసిన ఎస్కే బడేసాబ్**

**సంస్థాన్ నారాయణపూర్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వారి క్యాంపు కార్యాలయం నాంపల్లి లో ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్ కి తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో తుర్క కాశ కార్మికుల సమస్యలను నెరవేర్చాలని మైనారిటీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకులకు సంబంధం లేకుండా సబ్సిడీ లోన్స్ ఇప్పించాలని, రాయికొట్టేకార్మికులు ఆధునీకరణ పరికరాలు (మిషన్లు) అ%శీ%దేవిధంగా కృషి చేయాలని ప్రజా పాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాశ గూడ లను ప్రభుత్వమే దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి ప్రతి గ్రామానికి ఖబ్రస్తాన్ కు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. అనంతరం ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్ సానుకూలంగా స్పందించి తుర్క కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపుతానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కకాశ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ 15 వ మండల మహాసభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య**



**సంస్థాన్ నారాయణపూర్, ( క్రైమ్ మిర్రర్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల 15 వ మహాసభ ఈనెల 27న నారాయణపూర్ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఈ యొక్క మండల మహాసభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మంగళవారం నారాయణపూర్ చౌరస్తాలో మండల మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ మన దేశంలో 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో స్థాపించబడి ఈ డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించి భారతదేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం కావాలని తెలంగాణలో నైజాం రాజరిక వ్యవస్థ నిర్మూలన కొరకు భూస్వామ్య దొరల పెత్తందారి వ్యవస్థ నుండి పేద ప్రజల విముక్తి కొరకు దున్నేవారికి భూమి కావాలని రైతు కూలీలను సంఘటిత పరిచి, పీడిత ప్రజల పక్షాన నిలబడి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందు బాగాన నిలబడి పోరాటం నిర్వహించిన పార్టీ సిపిఐ. అదేవిధంగా నారాయణపూర్ మండల సమగ్ర అభివృద్ధి కొరకు త్రాగు సాగునీరు కావాలని రెండుసార్లు పాదయాత్ర చేసి ఈ మండలానికి త్రాగునీరు తీసుకురావడంలో సిపిఐ ది కీలక పాత్ర. కావున పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు హాజరై మండల మహాసభను విజయవంతం చేయగలరని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ కలకొండ సంజీవ చిలువేరు అంజయ్య పొట్ట శంకరయ్య, ఏఐవైఎఫ్ నాయకులు కొండూరు వెంకటేష్, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహా, మంచాల జంగయ్య,పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, తోకల రామ్ రెడ్డి, పందుల యాదగిరి,భీమనపల్లి గాలయ్య, కప్పల నరసింహ, గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు .

# లక్షల రూపాయల బ్రిడ్జి... కానీ ప్రయోజనం శూన్యం!



**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ జూన్ 17:** పట్టణంలోని సీతారాంపురం %-% బంగారుగడ్డ మధ్య మురుగు కాలువపై రూ.20 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి నిరుపయోగంగా వదిలేయడంపై సీపీఎం పార్టీ తీవ్రంగా మండిపడింది. మంగళవారం స్థానిక సీపీఎం నాయకులు బ్రిడ్జిని పరిశీలించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ, “గతంలో రూ.4 లక్షలు ఖర్చు చేసి పిల్లర్లు వేశారు. కానీ నిర్మాణం ఆగిపోయింది. తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మళ్లీ రూ.20 లక్షలు మంజూరు చేసి బ్రిడ్జిని పూర్తి చేశారు. కానీ, ప్రస్తుతం ఆ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్లు లేవు. ప్రజలు వినియోగించలేని పరిస్థితి ఉంది,” అని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రిడ్జి ఎత్తుగా నిర్మించడం వల్ల అప్రోచ్ రోడ్లు వేసే ప్రయత్నం చేస్తే, ఇరుపైపులా ఉన్న ఇండ్లు మునిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే వర్షాకాలంలో ముంపు భయంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు.“అప్రోచ్ రోడ్ల కోసం రూ.15 లక్షల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం వాటిని తక్షణమే మంజూరు చేసి పనులు ప్రారంభించాలి. లేదంటే సీపీఎం పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుంది,” అని మల్లేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, టూటౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు అయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, గునగంటి రామచంద్రు, భాస్కర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ఎమ్మెల్యేగా గెలిచి ఏడాదిన్నర కాలంలోనే మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న మల్కాజ్గిరి డైనమిక్ శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మల్కాజ్గిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తా లో కేక్ కట్ చేసి ఘనంగా మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని పేర్కొన్నారు. ప్రజలు తిరిగి బి ఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే బి ఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో మల్కాజ్గిరి అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వీరేశం యాదవ్,పరశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, సైదులు, ఖలీల్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్,చిన్న యాదవ్, శ్రీనివాస్, గణేష్, సుధాకర్, కోటేష్, శ్రీకాంత్, నవీన్, బంటి,కోటేశ్వర్, బాబు, కుమార్, రాములు, రజని, జ్ఞానేశ్వర్, రవీందర్, వేణుయాదవ్, కృష్ణ యాదవ్, లక్ష్మణ్, రాజు, శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మధు గౌడ్, హేమంత్, సత్యనారాయణ, కుమార్, నవనీత, సులోచన, యాదమ్మ, సురేష్, బాలకృష్ణ, ఫరీద్, విఠల్, భాస్కర్, అరుణ్ కుమార్ మరియు బి ఆర్ ఎస్ యువ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మైసమ్మ చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతాం

- అల్లాపూర్ లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తా
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను సాధ్యమైనంతవరకు త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి వార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా యూసఫ్ నగర్ స్మశాన వాటిక పరిశీలించి మౌలిక సదుపాయాలకి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు అక్కడే సూచనలు చేశారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాన్ని పరిశీలించి జరుగుతున్న పైప్లైన్ పనులు పూర్తి చేసి దానిపై మట్టి వేసి ఎక్కడి కక్కడ చెట్లు వేసి సుందరీకరణ చేసే విధంగా మొక్కలు నాటాలని సూచన చేశారు. అనంతరం వార్డ్ ఆఫీసు నందు జరిగిన అధికారులతో సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి అందించగా సంబంధిత అధికారులకు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు ట్రాఫిక్ సమస్య, వర్షం వస్తే బురదతో అస్తవ్యస్తంగా ఉండేదని కానీ నేడు ఎక్కడికక్కడ సిసి రోడ్లు నిర్మించుకుని నీటి పైప్లైన్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకున్నాం అని అన్నారు. ఇంకా కొన్ని కొన్ని చోట్ల ఉన్న పెండింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మైసమ్మ చెరువును అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు 66 కోట్ల రూపాయలతో పనులు కూడా చేపట్టామని డ్రైనేజ్ వాటర్ ఎట్టి పరిస్థితుల్లో చెరువుల్లో కలవకుండా పటిష్ట ప్రణాళికలు చేపట్టామని ఈ



సందర్భంగా వివరించారు. శబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో కట్ట నిర్మించడం వల్ల అక్కడ నీరు నిలవకుండా ఉంటుందని వర్షాలు వచ్చినా కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. గత పది ఏళ్ల కాలంలోనే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్ లో ముస్లిం, హిందూ స్మశాన వాటికలు, ఎక్కడికక్కడ కమ్యూనిటీ హాల్స్, పార్కులు, ఇండోర్ స్టేడియంలు, సిసి రోడ్లు, నీటి పైప్లైన్లు డ్రైనేజ్ వ్యవస్థను దాదాపు 80% పూర్తి చేసుకోగలిగామని, ఆనాడు అంత వేగంగా చేసుకోబట్టే ఈరోజు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉందని గుర్తు చేశారు. ఇంకా పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, అన్ని విభాగాల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకొమ్మలు

- శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

**కూకట్ పల్లి, జూన్ 09 (క్రైమ్ మిర్రర్) :** కాలనీలు అభివృద్ధి చెందాలంటే సంక్షేమ సంఘాలు ఎంతో దోహదపడతాయని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1 కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మాచర్ల విష్ణు కాలనీ వాసులతో కలిసి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాచర్ల విష్ణుని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ప్రగతి నగర్ 1 కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు కాలనీ ప్రజలందరికీ అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ, కాలనీ అభివృద్ధికి తోర్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్, వాణి, అనిత, బ్రహ్మం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతినగర్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాచర్ల విష్ణు

- శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్



**కూకట్ పల్లి, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో సోమవారం ప్రగతి నగర్ 1లో జరిగిన వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా మాచర్ల విష్ణు గెలుపొందిన విషయం విధితమే. మంగళవారం కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్ ప్రగతి నగర్ 1లో గెలుపొందిన అధ్యక్షుడు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శిగా రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మందుల శివకుమార్ మాట్లాడుతూ ఈ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో మాచర్ల విష్ణు ప్యానల్ గెలుపొందడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అసోసియేషన్ ఎన్నికల ముందు ప్రతిరోజు ప్రగతి నగర్ లో గడపగడపకు తిరుగుతూ ఆవు దూడ గుర్తుకు ఓటు వేయాలని ప్రతి ఓటర్లకి విజ్ఞప్తి చేశానని, మాచర్ల విష్ణు విజయం కోసం తనదైన శైలిలో కృషి చేసి గెలిపించామని అన్నారు. ప్రగతి నగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ఆయన మాచర్ల విష్ణును కోరారు.



# ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

- సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లో నక్సలైట్ లను ఏరివేస్తామనే కారణం గా జరిపే మారణహెూమం ను వెంటనే ఉపసంహరించాలని కోరారు.పొరుగు దేశమైన పాకిస్థాన్ తో మన భారత దేశం యుద్ధం ఆపినా,మన దేశ పౌరులు, మేధావులు , వామపక్ష, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు చర్చలు జరుపాలని కోరుతున్నా,కగార్ ను నిలిపి వేయకపోవడం విడ్డూరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రదాని మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, కోనేటి రాములు ,మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు రూపని ఇద్దయ్య, చంద్రమౌళి,చిరబోయిన లింగయ్య, మేడి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# హర్కర వేణుగోపాల్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల నరేందర్ ముదిరాజ్

**బాలానగర్, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %ఽ% పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు జన్మదినం సందర్భంగా మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల నరేందర్ మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.






## ఘనంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు వారి రక్తన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి, శాలువాలతో సత్కారించి, బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చీరతో ఫ్యాన్ కొక్కానికి ఉరి వేసుకుని వృద్ధుడు మృతి



**బాలానగర్, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :** అనారోగ్య కారణంగా ఓ వృద్ధుడు చీరతో ఫ్యాన్ కోక్కానికి ఉరిపోసుకొని మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోమటి బస్తీలో నివాసముండే 66 సంవత్సరాల ఎస్ సత్యనారాయణ తండ్రి పాపయ్య (66),కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు, భార్య, భర్త వేరువేరుగా ఉంటున్నారు. కాగా సత్యనారాయణకు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్ కోక్కానికి ఉరి వేసుకుని మృతి చెందాడు. తన కుమారుడు వెళ్లి చూడగా ఫ్యాన్ కొక్కనికి వేలాడుతుండడంతో బాలానగర్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందికి దింపి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలాపూర్ మొదటి అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట.అక్షరాభ్యాసం నిర్వహించిన అంగన్వాడి టీచర్ లాల్ భీ...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల తిరుమలాపూర్ అంగన్వాడి కేంద్రంలో నూతనంగా అడ్మిషన్ తీసుకున్న పిల్లలకు మరియు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రీస్కూల్ ప్రాముఖ్యతను అంగన్వాడీ కేంద్రంలో అందించే సదుపాయాలను ప్రీ స్కూల్ ఆటపాటల గురించి వర్క్ బుక్స్ గురించి తల్లులకు చెప్పడం జరిగింది గ్రామంలోని మూడు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లులను కోరడమైనది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్ లాల్ బి , అయ్యా , తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.

# చనిపోయిన భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :**మేడ్చల్ నియోజకవర్గం లోని షామీర్ పేట్ మూడు చింతల పల్లి గ్రామం లో “వెంకట సాయి ప్రవేట్ లిమిటెడ్” కంపెనీలో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికుడు శివ పని చేస్తుండేవాడు. అక్కడ పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శివ అనే కార్మికుడు మరణించాడు. శివ భవన నిర్మాణ కార్మికుడు బాలానగర్ ఇంద్రనగర్ కాలనీలో నివాసం ఉండేవాడు, కూలి కోసం మూడు చింతలపల్లి కి వెళ్లేవారు. అక్కడ మరణించిన శివ వాళ్ల కుటుంబ సభ్యులకు, బంధువులకు, ఇంద్రనగర్ కాలనీవాసులకు విషయం తెలిసిన వెంటనే శివ మృతదేహం దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. అలాగే ఇంద్రనగర్ కాలనీవాసులు చనిపోయిన శివ కుటుంబ సభ్యులు ఏం చేయాలో అర్థం కాక మా కుటుంబానికి ఎవరైతే న్యాయం చేస్తారని ఇంద్రనగర్ కాలనీవాసులను తెలుసుకొని, శివ కుటుంబ సభ్యులు, ఇంద్రనగర్ కాలనీవాసులు, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం దగ్గరికి వెళ్లి ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం గురించి తెలిపారు. వెంటనే స్పందించిన రవి హుటాహుటిన వెంకట సాయి ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ దగ్గరికి వెళ్లి శివ కుటుంబానికి ఎలాగైనా న్యాయం చేయాలని నష్టపరిహారం 8 లక్షల రూపాయలు చెక్కు రూపంలో శివ కుటుంబ సభ్యులకు ఇప్పించాడు. శివ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు గిరి, చక్రి, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ తో వ్యక్తి గత స్వేచ్ఛను భంగం కలిగించడం దుర్మార్గమైన చర్య

- తప్పు చేసిన వారెవరైనా శిక్షార్హులే..చట్టం నుండి తప్పించుకోలేరు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫోన్ ట్యాపింగ్ లో భాగంగా నా వ్యక్తిగత, పొలిటికల్ నెంబర్ రెండు ఫోన్ నెంబర్లు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో 2023 ఎన్నికల సమయంలో నవంబర్ 14 నుండి 30వ తేదీ వరకు సుమారు 600 ఫోన్లు ట్యాపింగ్ చేసారని సిఐ చెప్పారని అన్నారు. అందులో నా నెంబర్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో కేసీఆర్, ఆనాటి పాలకుల ఆలోచన ప్రతిపక్ష పార్టీలు బ్రతకొద్దని, ట్యాపింగ్ ఆయుధంతో రాజకీయ నేతలను, సినీ ప్రముఖులను, వ్యాపారవేత్తలను, న్యాయ మూర్తులను అందరిని బ్లాక్ మెయిల్ చేసి అందరి జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని బ్లాక్ మెయిల్ చేసి రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. రాష్టంలో బిఆర్ఎస్ గత 8 ఏళ్లపాటు ఫోన్ ట్యాపింగ్ లు చేసారని, ఆ నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అని, ఈ రోజు అదే జరుగుతుంది అని అన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ లో ఎస్ బిఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుని మిగితా నిందితులందరిని వెంటనే శిక్షించాలి డిమాండ్ చేసారు.




## కార్పొరేట్ కళాశాలలపై మాత్రమే కాదు గురుకుల కళశాలలపై కూడా కరుణ చూపండి

- బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 17 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థులపై నేరెళ్ల శారద చూపిస్తున్న శ్రద్ధకి ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా కార్పొరేట్ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు కూడా న్యాయం చేయండి. గురుకుల కళాశాలలో నీరు, మరుగుదొడ్లు వసతి, తినే ఆహారం కూడా సరిగా లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతు, విద్య వ్యవస్థను ఆగం చేస్తున్న అంశాలపై కూడా దృష్టి సారించాలని కోరుతున్నాము. ప్రతి విద్యార్థికి నిత్యావసర వస్తువులతో సహా అన్ని వసతులు కల్పించి వారికి సహకరించాలని బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ డిమాండ్ చేసారు.

# ఆఫీసుల చుట్టూ తిరగొద్దన్న ఉద్దేశంతో గ్రామాల్లో రెవెన్యూ సస్సులు...!

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!
- ఎల్లకొండలో రెవిన్యూ సదస్సుకు పాల్గొన్న ఎమ్మెల్యే...!



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రెవెన్యూ సదస్సులతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామంలో ఎమ్మార్వో బుచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరై రైతులు ఇచ్చిన అర్జీలను సేకరించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు చక్కటి పరిష్కారం దొరుకుతుందని చెప్పారు.గత ప్రభుత్వం అమలు చేసిన ధరణిలో వైఫల్యాలను అధిగమించి రైతుకు సత్వర న్యాయం చేయడానికి నేడు ఉన్న ప్రభుత్వం భూ భారతి అమలు చేస్తుందని,అందుకోసమే క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారికంగా పరిష్కరించడం కోసం రెవెన్యు సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.భూ సమస్యల పై ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగొద్దన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని..ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి.. భూ భారతి చట్టంతో పరిష్కార మార్గం చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాం రెడ్డి,గుడ్డి మల్కాపూర్ డైరెక్టర్,ఎల్లకొండ మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఆర్ఐ రంజితరెడ్డి, రాజు,ఏఎంసి వైస్ చైర్మన్ బాల్వంత్ రెడ్డి, డైరెక్టర్ లింగం, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్స్, నాయకులు నాగిరెడ్డి, ప్రభాకర్, ప్రకాష్, గోపాల్,రవి, జంగయ్య, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ 11వ అవిర్భావ దినోత్సవం మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ మైకెల్ మనోహార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ జెండాను సీనియర్ కామ్రేడ్ సంపత్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్స్ స్వప్న,ఉదయ్, నర్సింగ్ ఆఫీసర్ జాయ్ మెర్సీ, సునీత, బాలమణి, అనిత, వసంత, ప్రభావతి, ప్రేమలత, విజయ్ లక్ష్మి, జూనియర్ అనలిస్టు కవిత, కావ్య, ల్యాబ్ టెక్నిషన్ రహీమ్, రఘు, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అంగన్వాడి సామూహిక అక్షరాభ్యాసం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ లోని నంది పల్లె, వెంగలాపూర్ అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో నూతనంగా అడ్మిషన్ తీసుకున్న పిల్లలకు మరియు అంగన్వాడి కేంద్రంలోని పిల్లలందరికీ సామూహిక అక్షరాభ్యాసం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రీస్కూల్ ప్రాముఖ్యతను అంగన్వాడీ కేంద్రంలో అందించే సదుపాయాలను ప్రీ స్కూల్ ఆటపాటల గురించి వర్క్ బుక్స్ గురించి తల్లులకు చెప్పడం జరిగింది గ్రామంలోని మూడు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లులను కోరడమైనది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి టీచర్లు సరోజన, రజిత, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయాలు, తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.



## ఆంధ్ర జ్యోతి విలేకరి పాండు ను పరామర్శించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**యాదగిరిగుట్ట క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి విలేఖరి రాయగిరి పాండు చెల్లె స్వర్ణలత ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారితో పాటు యాదగిరిగుట్ట టీజేయు మండల అధ్యక్షులు రాజు, సీనియర్ జర్నలిస్టు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పైడిపల్లి మండలం లోని దీకొండ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా ప్రవేశం పొందిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శారద, ఆయా ప్రవంతి పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అసత్య ఆరోపణలు మానుకోవాలి

- కాంగ్రెస్ యువ నాయకుడు బూడిద నాగరాజు



**యాదగిరిగుట్ట క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక కొంత మంది రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బూడిద నాగరాజు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో ఎమ్మెల్యేపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని, అలాంటివారిపై చట్టపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. వ్యక్తిగతమైన దూషణాలు,నిరాదరణమైన ఆరోపణలు మానుకోవాలన్నారు. ఎమ్మెల్యే అయిలయ్య నిత్యం ప్రజల్లో ఉండి పని చేస్తున్నారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తారన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న బీసీ ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం మానుకోవాలని, లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మా నాయకుని పై నిందలు వేస్తే ఊరుకోమని తెలిపారు.

# దూప దీప నైవేద్య పథకం నూతన కార్యవర్గం ఎన్నిక



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల పరిధిలోని మాసానుపల్లి గ్రామంలో ధూప దీప నైవేద్య పథకంలో పనిచేస్తున్న పూజారులు మాసాన్ పల్లి శివాలయంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ సలహాదారులుగా కొల్లా వజ్జుల శ్రీనివాస్ శర్మ మండల అధ్యక్షుడిగా పి వేణుగోపాలాచార్యులు ఉపాధ్యక్షుడిగా కాటూరి శ్రీధర్ ఆచార్యులు కే వెంకట రాఘవన్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల రమేష్ శర్మ, కోశాధికారిగా వీ కృష్ణమోహన్, గౌరవ సలహాదారులు మోత్కూర్ ప్రదీప్ శర్మ, మహిళా ప్రతినిధిగా కొందూరు విశాలాక్షి, కార్యవర్గ సభ్యులుగా సర్పే జూ నరసింహచారి, రాములు చారి,మొండ గుజ్జుల కోటిలింగం, కాటూరి వేణు, ఉప్పల సాయి శర్మ, పైడికొప్పుల శేఖర్ పాల్గొన్నారు